


# కరపత్రం

SINCE 2014

శనివారం మే 31 2025 | సంపుటి :0 | సంచిక :226 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

# ఉగ్రచర్యలకు ప్రతీకారం తీర్చుకుంటామని వాగ్దానం చేసా



### వాగ్దానాన్ని నెరవేర్చాక మళ్లీ ఇక్కడకు వచ్చా
### ఆపరేషన్ సిందూర్‌తో పాక్ పీచమణిచాం
### బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ

పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తామని బిహార్ పర్యటన సందర్భంగా గతంలో తానిచ్చిన హామీ నేరవేర్చానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రతిదాడి చేసి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. భారత్ మహిళల సిందూరం శక్తి ఎలా ఉంటుందో పాకిస్థాన్ చూసిందని ప్రధాని మోదీ అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ తమకు రక్షణగా ఉందని ఉగ్రవాదులు భావిస్తున్నారని, వారికి సైతం భారత్ దెబ్బ ఎలా ఉంటు-ందో రుచి చూపించామని ఎద్దేవా చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బిహార్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఆయన కరకట్‌లో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు.

2లో..

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నిర్మాత AM రత్నం..

**వీరమల్లుకి ప్రభుత్వం టికెట్ ధరలు పెంచనుందా!**



2లో..

### మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి..

# మమ్మల్ని లాగొద్దు



## కవిత వ్యాఖ్యలపై రఘునందన్

»రాష్ట్రంలో భాజపా బలం పుంజుకుంటోందని, కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతోందని అన్నారు.

»భారాస పతనం: పార్లమెంటు ఎన్నికల్లో భారాస ఒక్క సీటూ గెలవలేదని, ఆ పార్టీ "చెల్లని రూపాయిగా" మారిందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు.

» కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత "చెల్లని రూపాయి" అయ్యారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో అమరుడు శ్రీకాంత్‌చారి కుటుంబానికి, తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన 1200 మంది అమరులను పట్టించుకోలేదని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం పదేళ్లు దోచుకుందని విమర్శించారు.

మిగతాది 2లో

## ఇందిరమ్మ ఇళ్లకు 2.10లక్షల లబ్ధిదారులు ఎంపిక: పొంగులేటి



హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్లకు ఇప్పటి వరకు 2.10లక్షల మంది లబ్ధిదారులు ఎంపికైనట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వచ్చే నెల 10లోగా మిగతా లబ్ధిదారుల జాబితా సిద్ధమవుతుందన్నారు. పైలట్ ప్రాజెక్టులో 42వేల ఇళ్లు మంజూరు చేయగా.. 24వేలు ప్రారంభమయ్యాయని, సుమారు వంద ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. "లబ్ధిదారుల జాబితాకు సంబంధించి ప్రతిపక్ష ఎమ్మెల్యేలను 40 శాతం పేర్లు ఇవ్వమన్నాం. మిగతా 60శాతం ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేస్తాయి. కేటీఆర్ జాబితా ఇవ్వలేదు.. అధికారులనే ఎంపిక చేయమన్నారు. ఐటీడీఏ పరిధిలో చెంచులకు 9,200 ఇళ్లు మంజూరు చేశాం. హైదరాబాద్‌లోని 16 స్లమ్స్‌లో నాలుగంతస్తుల భవనాలు నిర్మిస్తాం. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లోనూ ఇదే తరహాలో నిర్మిస్తాం"అని మంత్రి తెలిపారు.

## కొత్తగూడెంలో 17 మంది మావోయిస్టుల లొంగుబాటు



2లో..

## పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు?: కిషన్‌రెడ్డి

దిల్లీ: భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. సైన్యం విజయాన్ని దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్‌రెడ్డికి అది భాజపా కార్యక్రమంగా కనిపిస్తుందా అని మండిపడ్డారు.



2లో..

## హైదరాబాద్‌లో మరో భారీ మోసం.. జీడిమెట్లలో రూ.150 కోట్ల స్కామ్




2లో..

భాగ్యనగరంలో మరో భారీ మోసం వెలుగు చూసింది.

## ఊట్పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజలో కాంగ్రెస్ నాయకులు..



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
బోధన్ మండలంలోని ఊట్పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి టిపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వర్ రావ్ ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో సమావేశమై వారికి తగు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని గ్రామ కార్యదర్శికి సూచించారు. డ్వాక్రా సభ్యులుగా ఉన్న లబ్ది దారులకు శ్రీనిధి లోన్ల ద్వారా దాదాపు 50 వేల నుండి 70 వేల రుణాలు అందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు టప్పా సాయిలు, అబ్దుల్ ఖాదర్, సాయిరెడ్డి, భాస్కర్ రెడ్డి, తిరుమలేశ్, సుమన్, ఇస్మాయిల్, గ్రామ కార్యదర్శి సుభాష్ రెడ్డి, లబ్ది దారులు తదితరులు ఉన్నారు.

## గంజాయి పట్టివేత...కేసు నమోదు..

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
బోధన్ పట్టణంలోని ఉద్మీర్‌గల్లి కి చెందిన తాహెర్ అనే వ్యక్తి వద్ద 130గ్రా. గంజాయి పట్టుకున్నట్లు పట్టణ సీఐ వెంకట్ నారాయణ తెలిపారు. ఉద్మీర్ గల్లీ కి చెందిన తాహెర్ గంజాయి విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు శుక్రవారం దాడి చేసి తాహెర్ ను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అతని వద్ద నుండి 130గ్రాముల గంజాయి ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

## కలుషిత నీరు త్రాగి మేకలు మృతి

**- రూ. 90 వేల నష్టం...**



**కరపత్రం ప్రతినిధి ఏర్గట్,మే 30 :**
మండల కేంద్రం ఏర్గాట్లకు చెందిన మెరుగు గంగయ్య కు చేందిన ఆరు మేకలు శుక్రవారం కలుషిత నీరు త్రాగి మృతి చెందనట్లు గంగయ్య తెలిపారు.రోజు వారి లాగే మేకలను మెతకు తీసుకెళ్లగా అనుకోకుండా కలుషిత నీరు త్రాగి మృతవాత పడ్డాయాని, మృతి చెందిన మేకల విలువ రూ. 90వేలకు పైనే ఉంటుందని బాధితుడు తెలిపారు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని అయన ప్రభుత్వన్ని వేడుకున్నాడు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు అందజేత



**కరపత్రం ప్రతినిధి ఏర్గట్ల,మే 30 :**
ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు తప్పకుండా ఇండ్లను నిర్మించుకోవాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాలే శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షేక్ కరీం అన్నారు.ఏర్గట్ల మండలంలోని భట్టాపూర్ లో స్థానిక గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి ఆకుల రవి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రఫీ,చిలుక ప్రసాద్,లబ్ధిదారులు,తదితరులుపాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రధాని మోడీ లక్ష్యం.... జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు



**కరపత్రం ప్రతినిధి కామారెడ్డి మే 30**
దేశంలో రైతంగాని బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం 14 పంటలకు కనీస మద్దతు ధర పెంచి రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపారని బిజెపిజిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి వారు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నీలపు చిన్నరాజులు మాట్లాడుతూ పంట పండించే రైతులకు భరోసా కల్పించడమే కాకుండా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని, జిల్లా రైతుల తరపున ప్రధాని, కేంద్ర క్యాబినెట్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్రావు, కిసాన్ మోర్చా నాయకులు గంగారెడ్డి, ఆనంద్ రావు, లింగారావు, రాజు, జైపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, వీరేశం, రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రచర్యలకు ప్రతీకారం తీర్చుకుంటామని వాగ్దానం చేసా

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. శ్రీరాముడు ఒక్కసారి మాట ఇచ్చారంటే.. దానికి కట్టుబడి ఉంటారన్నారు. అదే విధానాన్ని తామూ అనుసరిస్తున్నట్లు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన రెండో రోజు అంటే మే 24వ తేదీన బిహార్‌లో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తామంటూ బిహార్‌లోని మధుబన్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రకటించారు. నాడు ఇచ్చిన మాటకు కట్టు-బడి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ వాగ్దానం చేసిన 35 రోజులకు మళ్లీ తాను బిహార్‌కు వచ్చానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. అంతేకాదు.. పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టామని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇది నయా భారత్ శక్తి అంటూ ఆయన అభివర్ణించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు భారత్ శక్తి బాగా అర్థమైందన్నారు. అయితే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ జరుపుతున్న పోరు ఆగలేదని స్పష్టం చేశారు. మరోసారి ఈ తరహా దాడి జరిగితే మాత్రం పాము తలను నాశనం చేస్తామని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌ను ప్రధాని మోదీ పరోక్షంగా హెచ్చరించారు. మరికొన్ని నెలల్లో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి అధికారం చేజిక్కించుకోవాలని ఎన్డీయే కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 80 స్థానాలను గెలుచుకుని అతి పెద్ద పార్టీగా అవతరించింది. ఇవే ఎన్నికల్లో జేడీయూ 45 స్థానాలకు కైవసం చేసుకుంది. మిత్ర ధర్మంలో భాగంగా సీఎం పదవి నితీశ్ కుమార్ చేపట్టారు. అదీకాక.. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 29 స్థానాలను ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు గెలుచుకున్న విషయం విదితమే.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నిర్మాత AM రత్నం..

మొదటిపేజీ తరువాయి
పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కెరీర్లో తొలి పాన్ ఇండియా మూవీ 'హరిహర వీరమల్లు'.ప్రపంచవ్యాప్తంగా జూన్ 12న థియేటర్లలో రిలీజ్ కానుంది. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత AM రత్నం పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తున్నారు.ఈ సందర్భంగా నేడు (మే30న) నిర్మాత AM రత్నం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. 'హరిహర వీరమల్లు' సినిమాకు సంబంధించిన పలు అంశాలపైనా ఆయన సీఎంతో చర్చించినట్లు నిర్మాణ సంస్థ మెగా సూర్య ప్రొడక్షన్స్ వెల్లడించింది. అలాగే తెలంగాణలో ఈ మూవీ టికెట్ ధరల గురించి కూడా ప్రస్తావించినట్లు తెలిపింది. 'నిర్మాత AM రత్నం గారు గౌరవనీయులైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గారిని హరి హర వీరమల్లు మూవీ గురించి చర్చించడానికి కలిశారు. ఈ చిత్రం 17వ శతాబ్దంలో చారిత్రక కథతో వస్తోన్నందున సీఎంతో చర్చించడం జరిగింది.అయితే, ఈ మూవీ సాధారణ వాణిజ్య చిత్రాలకు భిన్నంగా భారీ స్థాయిలో రూపొందించబడిన చారిత్రక ఇతిహాసం కావడంతో టిక్కెట్ ధరల సవరణ విషయం కూడా ప్రస్తావించడం జరిగింది. మాకు తన విలువైన సమయాన్ని మరియు మద్దతును ఇచ్చినందుకు గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు' అని నిర్మాణ సంస్థ పోస్టులో వెల్లడించింది.

## పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు?: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
"మన ఎంపీలు పార్టీలను పక్కన పెట్టి ప్రపంచమంతా తిరుగుతున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేయాల్సి వచ్చిందో ప్రపంచానికి చెబుతున్నారు. అసలు పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు?. కాంగ్రెస్ కారణంగానే పీవోకే అంశం రావణ కాష్టంగా రగులుతూనే ఉంది. ఉగ్రవాదులు దాడి చేస్తే గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లాగా సంతాపాలతో సరిపుచ్చుకోలేదు. పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రైక్ చేసింది మోదీ సర్కారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్‌కు ఎలా నరకం చూపించామో ప్రపంచం చూసింది"అని కిషన్‌రెడ్డి అన్నారు.

## హైదరాబాద్‌లో మరో భారీ మోసం.. జీడిమెట్లలో రూ.150 కోట్ల స్కామ్

మొదటిపేజీ తరువాయి
జీడిమెట్ల: భాగ్యనగరంలో మరో భారీ మోసం వెలుగు చూసింది. స్టాక్‌మార్కెట్లో పెట్టుబడుల పేరుతో ఓ సంస్థ రూ.150 కోట్ల మేర శఠగోపం పెట్టింది. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్ గణేశ్‌నగర్‌లో కొందరు వ్యక్తులు 'ది పెంగ్విన్ సెక్యూరిటీస్' పేరుతో ఓ సంస్థను ఏర్పాటు చేశారు. స్టాక్‌మార్కెట్లో పెట్టుబడులు అంటూ మదుపర్ల నుంచి దాదాపు రూ.150 కోట్లకు పైగా వసూలు చేశారు. వీరిని నమ్మి రూ.లక్ష నుంచి రూ.కోటి వరకు బాండ్ల రూపంలో 1,500 మంది ఈ సంస్థలో పెట్టుబడులు పెట్టారు. మోసపోయామని ఆలస్యంగా తెలుసుకున్న బాధితులు పెద్ద ఎత్తున శుక్రవారం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కొత్తగూడెంలో 17 మంది మావోయిస్టుల లొంగుబాటు

మొదటిపేజీ తరువాయి
కొత్తగూడెం నేరవిభాగం: కొత్తగూడెంలో 17 మంది మావోయిస్టు సభ్యులు జిల్లా పోలీసులు, సీఆర్పీఎఫ్ అధికారుల సమక్షంలో లొంగిపోయారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడారు. లొంగిపోయిన వారిలో ఏసీఎం క్యాడర్‌కు చెందిన ఇద్దరు, పార్టీ సభ్యులు నలుగురు, మిలీషియా సభ్యులు 11 మంది ఉన్నట్లు వివరించారు. ఏజెన్సీ ప్రాంత వాసుల్లో మావోయిస్టు సిద్ధాంతాలపై నమ్మకం సన్నగిల్లిందన్నారు. తెలంగాణలో మావోయిస్టులకు ఆశ్రయం ఉండే పరిస్థితులు లేవని చెప్పారు.విశ్వసనీయ సమాచారంతో ఇటీవల జిల్లాలో 20 మంది సాయుధ దళ సభ్యులను అరెస్టు చేసి 12 ఆయుధాలను జప్తు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 282 మంది మావోయిస్టు దళ సభ్యులు జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందినట్లు ఎస్పీ వివరించారు.

### మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి..

## మమ్మల్ని లాగొద్దు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: భాజపా ఎదుగుదలను ఆపాలని కుట్రలు పన్నుతున్నారని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భారాస ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు.

"చిట్‌చాట్‌లు ఎందుకు?.. ధైర్యముంటే ప్రెస్‌మీట్‌లు పెట్టండి. తప్పుడు వార్తలు రాయిస్తున్నారని చెప్పడం ఎందుకు? భారాసతో మా పార్టీ అధిష్ఠానం ఎప్పుడూ మాట్లాడలేదు. లేనిపోని పంచాయితీలు ఎందుకు?.. కుండ బద్ధలు కొట్టినట్లు చెప్పండి. చిట్‌చాట్‌ల పేరుతో మా పార్టీని వివాదంలోకి లాగొద్దని కవితకు విజ్ఞప్తి చేస్తున్నా. మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి.. మమ్మల్ని లాగొద్దు. తెరాస (ప్రస్తుతం భారాస) గతంలో అనేక పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2004లో కాంగ్రెస్‌తో తెరాస పొత్తు పెట్టుకుంది. 2009లో మహా కూటమి పేరుతో పలు పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2014లో పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తామన్నది ఎవరు? భారాసతో భాజపా ఎప్పుడైనా పొత్తు పెట్టుకుందా? హరీశ్ కోవర్టు అయితే ఎందుకు సస్పెండ్ చేయలేదు?

రాష్ట్రంలో భాజపా బలం పుంజుకుంటోంది.. కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతోంది. పార్లమెంటు ఎన్నికల్లో భారాస ఒక్క సీటూ గెలవలేదు. ఆ పార్టీ చెల్లని రూపాయిగా మారిందని ప్రజలు భావిస్తున్నారు. భాజపా, భారాస ఒక్కటనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత చెల్లని రూపాయి అయ్యారు. పదేళ్ల పాలనలో అమరుడు శ్రీకాంత్‌చారి కుటుంబానికి ఏమీ దక్కలేదు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన 1200 మంది అమరులను పట్టించుకోలేదు. కేసీఆర్ కుటుంబం పదేళ్లు దోచుకుంది. హరీశ్‌రావు భాజపా కోవర్టు అయితే మంత్రివర్గం నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదు? భారాస బలహీనపడాలి అనుకునేవాళ్లే కవిత వెనక ఉన్నారు. ఆమె కొత్త పార్టీ పెడుతోందని నాకు సమాచారముంది. భారాసకు అభ్యర్థులు లేక ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కోవర్టు పని చేసే వాళ్లు భాజపాలో ఉండరు" రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు.

## వందేభారత్‌లో కాలం చెల్లిన కూల్ డ్రింక్స్.. కేరళ హెచ్‌ఆర్‌సీ నోటీసులు



వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణికులకు కాలం చెల్లిన శీతలపానీయాలు ఇచ్చారంటూ వచ్చిన ఆరోపణలపై కేరళ మానవ హక్కుల సంఘం సీరియస్ అయింది.

తిరువనంతపురం: మంగళూరు- తిరువనంతపురం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణికులకు కాలం చెల్లిన శీతలపానీయాలు ఇచ్చారంటూ వచ్చిన ఆరోపణల నేపథ్యంలో కేరళ మానవ హక్కుల సంఘం సీరియస్‌గా స్పందించింది. ఈ ఘటనపై స్వయంగా కేసు నమోదు చేసింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేసి 15 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని పాలక్కాడ్‌లోని డివిజనల్ రైల్వే మేనేజర్‌కు నోటీసులు జారీ చేసినట్లు హెచ్‌ఆర్‌సీ ఓ ప్రకటనలో పేర్కొంది. రైలులో అందించే శీతల పానీయాల గడువు తేదీ దాటిపోయిందంటూ స్థానిక మీడియాలో వచ్చిన కథనాల నేపథ్యంలో ఈ తరహా చర్యలు చేపట్టింది. ఆ కూల్ డ్రింక్ బాటిళ్లపై తయారీ తేదీ గతేడాది సెప్టెంబర్ 25 ఉండగా.. ఎక్స్‌పైర్ డేట్ మాత్రం మార్చి 24, 2025గా ఉంది. అయితే, ప్రయాణికులు ఫిర్యాదు చేసినా.. క్యాటరింగ్ సిబ్బంది పట్టించుకోలేదంటూ ఆరోపణలు రావడంతో మానవహక్కుల కమిషన్ స్పందించి కేసు నమోదు చేసింది. ఈ కేసును జూన్ 26న విచారణ చేపట్టనుంది.

## బీఎస్ఎఫ్ దెబ్బకు.. పాక్ ఇప్పట్లో కోలుకోవడం కష్టమే!: అమిత్ షా



పాకిస్థాన్ దుశ్చర్యలను దీటుగా తిప్పికొట్టిన భారత సరిహద్దు భద్రతా దళాల )పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసలు కురిపించారు. ఇటీవల చేపట్టిన సైనిక ఆపరేషన్ సమయంలో పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయని అన్నారు. వారి సమాచార, నిఘా నెట్‌వర్క్‌ను కూల్చివేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా జమ్మూ కశ్మీర్‌లో పర్యటించిన ఆయన.. బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందన్నారు.

"ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిస్పందనగా పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దులోని పౌరులపై దాడులు చేసింది. వీటిని మన బీఎస్ఎఫ్ దళాలు దీటుగా తిప్పికొట్టాయి. దాదాపు 118 పాక్ పోస్టులను ధ్వంసం చేశాయి. శత్రువుల నిఘా వ్యవస్థను ఒక్కొక్కటిగా కూల్చివేశాయి. వాటిని పునరుద్ధరించేందుకు శత్రువులకు దాదాపు నాలుగు నుంచి ఐదేళ్లు పడుతుంది" అని అమిత్ షా పేర్కొన్నారు.

బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ నుంచి తనకు అందించిన సమాచారం ప్రకారం.. పాక్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు భారీ దెబ్బ తగిలిందన్నారు. కొంతకాలం పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో వారు లేరన్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సంసిద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అప్రమత్తంగా ఉంటూ స్పష్టమైన వ్యూహాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. భారత సరిహద్దులో ఎటువంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్ఎఫ్ జవాన్లేనని అన్నారు.

### త్వరలో ప్యాకేజీ..

జమ్మూ కశ్మీర్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా.. ఇటీవల పాకిస్థాన్ జరిపిన దాడుల సందర్భంగా నష్టపోయిన కుటుంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార కేంద్రాలు, ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పరిహార ప్యాకేజీని కేంద్రం త్వరలో ప్రకటిస్తుందన్నారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన అక్కడి స్థానికులతో మాట్లాడారు.

# మహాత్మా మావో ఇకనైనా దిగిరా తండ్రి

# నీ పేరుతో జరుగుతున్న ఈ ఘోరకలిని ఆపు

శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్

**-సాయుధ పోరు వద్దు శాంతి మార్గం ముద్దు .. అని మా భారత మావోయిస్టులకు చెప్పిపో తండ్రి**

సిపిఐ (మావోయిస్టు) పార్టీ నాయకుడు శ్రీ తిప్పిరి తిరుపతి గారికి అతని తమ్ముని కూతురు సుమ రాసిన లేఖ సోషల్ మీడియాలో సంచలనం రేపుతున్నది. ఆ లేఖ ఎందరిలోనో అంతర్ మదనాన్ని జరుపుతున్నది. అదే ఇది.

తిరుపతి అలియాస్ దేవ్ జీ గా ప్రసిద్ధి చెందిన ఈ మావోయిస్టు నాయకుడు తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోరుట్ల కు చెందినవాడు . అతని తండ్రి పేరు వెంకట్ నర్సయ్య. తిరుపతి జాతీయ దర్యాప్తు సంస్థ (%చీ×ూ%) మోస్ట్ వాంటెడ్ లిస్ట్ లో ఉన్నాడు.పార్టీ లోపల అతన్ని సంజీవ్, చేతన్, రమేష్, సుదర్శన్, దేవన్న అని పిలుస్తారు. తిరుపతి, మావోయిస్టు పార్టీ సెంట్రల్ మిలిటరీ కమిషన్‌లో సీనియర్ సభ్యుడు.%జూ×% (మావోయిస్ట్) యొక్క సెంట్రల్ రీజినల్ బ్యూరో (%జ=దీ%)కి సైనిక విషయాలలో నిష్ణాతుడు. ఏప్రిల్ 2010లో దంతెవాడలో 74 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌కు చెందిన 74 మంది జవాన్ల హత్యకు కారణమైన వారిలో తిరుపతి కూడా ప్రధాన సూత్రధారి అని పోలీసులు భావిస్తున్నారు.
తిరుపతి వయస్సు 63 సంవత్సరాలు ఉండవచ్చని అంచనా.
తిప్పిరి తిరుపతి నాలుగున్నర దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్నాడు. అప్పుడు సిపిఐ ఎంఎల్ పీపుల్స్ వార్ గ్రూపుగా పనిచేస్తున్న నక్సలైట్ల సిద్ధాంతాలతో ఆకర్షితుడైన తిరుపతి అజ్ఞాతంలోకి వెళ్లాడు. తిరుపతిని ఉత్తమశ్రేణి విద్యార్థిగా, మంచి భావుకుడిగా, మేధావిగా తన సహచర విద్యార్థులు భావించేవారు.
తిరుపతి అజ్ఞాతంలోకి వెళ్లిన తర్వాత తిరిగి ఇంటి వైపు రాలేదు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర రాష్ట్ర రక్షణ బలగాలు చేపట్టిన మావోయిస్టుల వేట ఇప్పుడు దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్నది.
మావోయిస్టు నక్సలైట్లు దండకారణ్యం లోని అబూజ్ మడ్ అడవులు, కర్రె గుట్టలు లాంటి దుర్భేద్య ప్రాంతాల్లో బలమైన స్థావరాలు ఏర్పరచుకున్నారు.
సాయుధ పోరాటం పేరుతో నక్సలైట్లు మావోయిస్టు పార్టీగా ప్రభుత్వ యంత్రాంగానికి పరిపాలనకు సవాల్ గా మారారు.
ఈ నక్సలైట్ల ఉద్యమంలో కార్యకర్తలు నాయకులు ఎందరో చనిపోయారు, ఎన్కౌంటర్లలో చంపబడ్డారు.
అంతకుమించి పౌరులను నక్సలైట్లు చంపిన గణాంకాలు ఆశ్చర్యపరుస్తాయి.
పోలీసులు కేంద్ర రక్షణ బలగాలను మందు పాతరలతో, క్లే మోర్ మైన్స్ తో, దేశవాళీ తుపాకుల నుండి ఏకే 47 వరకు అధునాతన ఆయుధాలతో, బాంబులతో, గ్రెనేడ్ లతో, చివరికి రాకెట్ లాంచర్లతో మావోయిస్టులు చేసిన హత్యల గణాంకాలు మరింత ఆశ్చర్యపరుస్తాయి.సాయుధ పోరాటం పేరుతో హింసా మార్గంతో తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుందని పని చేస్తున్న ఈ మావోయిస్టు నక్సలైట్లు దేశ అంతర్గత పరిపాలనకు అవరోధంగా మారారు.దేశంలో శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడిందని భావించిన ప్రభుత్వాలు గతంలో ఈ ఉద్యమాలపై నిషేధాలు విధించారు. అయినా ఆయుధం ఒక ఆకర్షణగా మారడంతో యువకులు, చదువుకున్న వాళ్ళు, చదువు రాని పామరులు, భూస్వాముల బాధితులు ఎందరో ఈ నక్సలైటు కార్యకలాపాలకు ఆకర్షించబడి నక్సలైట్ పార్టీల్లో పనిచేశారు.నక్సలైట్ల ఆటలు పాటలు మాటలు భావజాలం సామాన్య జనాన్ని ఆకర్షించింది. కాబట్టి సామాన్య జనం నక్సలైట్ల కార్యాచరణ వైపు ఆకర్షించబడి పని చేశారు.ఈ సాయుధ మార్గంలో కొంతకాలం పయనించిన వేలాదిమంది నిరాశకు గురై ఉద్యమం నుండి దూరమయ్యారు. దశాబ్దాలు గడుస్తున్న కొద్దీ ఈ మావోయిస్టు నక్సలైట్ల కార్యాచరణ గమ్యం లేని ప్రయాణం అని భావించి సరెండర్ అయినటువంటి నక్సలైట్ల సంఖ్య లెక్క లేనంతగా ఉంది.దేశంలోపల ఒక ప్రత్యేక సైన్యం తయారు చేసుకొని దానికి పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ అని పేరు పెట్టుకుని ఈ దేశ పాలనను అంతం చేయాలని పోరాటం చేస్తున్నారు మావోయిస్టులు.
నక్సలైట్ల ఈ తిరుగుబాటులో భూస్వాములు పెట్టుబడిదారులు ఎందరైతే చనిపోయారో అంతకుమించి సామాన్య ప్రజలు మావోయిస్టుల చేతుల్లో చనిపోయారు.




నక్సలైట్ల సిద్ధాంతాన్ని ఆశయాలను వారి తుపాకీ మింగేసింది. ఏ తుపాకీ ప్రజలను ఆకర్షించిందో అదే తుపాకీ ప్రజలపై యుద్ధం ప్రకటించింది.పీపుల్స్ వార్ అంటే ప్రజా యుద్ధం కాదు ప్రజలపై యుద్ధం అని విమర్శకులు వ్యాఖ్యానించి అంతగా నక్సలైట్ల ఉద్యమం దిగజారింది. ఈ పరిణామాలన్నీ ప్రజాస్వామ్య పద్ధతికి విరుద్ధంగా వ్యతిరేకంగా మారడంతో గత్యంతరం లేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నక్సలైట్లను అదుపులో ఉంచడానికి ప్రయత్నం చేస్తూ వచ్చాయి. ఇప్పుడు ఏకంగా కేంద్ర ప్రభుత్వం ఒక స్పష్టమైన కఠినమైన ఆపరేషన్ కగార్ ను చేపట్టింది.దీంతో వందలాదిమంది మావోయిస్టు నక్సలైట్లు ఈ ఆపరేషన్ లో చనిపోతున్నారు. అంతకుమించి వేల సంఖ్యలో నక్సలైట్లు లొంగి పోతున్నారు.మన భారత దేశంలో మొదటిసారి నక్సలైట్ల ప్రైవేట్ మిలిటరీ బలగాలపై దేశ రక్షణ బలగాలు పట్టు సాధిస్తున్నాయి.పది రోజుల క్రితం సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీ నంబాల కేశవరావు చనిపోవడం సంచలనం గా మారింది.
నంబాల కేశవరావుకు సమకాలీకుడు అయిన తిప్పిరి తిరుపతి పేరు సోషల్ మీడియాలో ఇప్పుడు మళ్లీ ఒకసారి ప్రముఖంగా ప్రచారంలోకి వచ్చింది.

**- దానికి కారణం అతని తమ్ముడి కూతురు సుమ**

ఆమె రాసిన లేఖ ఎన్నెన్నో విషయాలను బాధలను ఆవేదనను రేపుతున్నది.
ఈ అమ్మాయి పుట్టకముందు ఉద్యమంలోకి వెళ్లిన తిరుపతి తిరిగి రావాలని సుమ కోరుకుంటున్నది.

**- ఇకనైనా ఇంటికి వచ్చేయండి పెదనాన్న అని కోరిన ఆ అమ్మాయి మాటలు ఎన్నెన్నో కోణాల్లో, ఎన్నెన్నో భావాలను వ్యక్తపరుస్తున్నది**

దొరలకు వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించినందుకు ఈ ఆపరేషన్ కగార్ చేపట్టారా? అంటూ సుమ అడిగిన ప్రశ్నలోని లోతును ఎవరికి వారు శోధించాల్సిందే.

**- దేశంలోపలికి చొచ్చుకొని వచ్చి హత్యలు చేస్తున్న తీవ్రవాదుల శాంతి చర్చలకు అవకాశం ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, మావోయిస్టులతో ఎందుకు శాంతి చర్చలు జరపదు అని సుమ ప్రశ్నించడం కూడా ఒక ఆలోచనకు కారణమైంది**

**- ఒక సామాన్య బాలికగా, తన పెద్ద నాన్న పై ఉన్న ప్రేమ ఈ ఉత్తరం రాయించి ఉంటుంది. రక్తసంబంధం లోని గాఢత ఈ లేఖకు ప్రేరణ అయి ఉంటుంది. సుమ ఉత్తరము లోని ప్రశ్న ఒక థీసిస్ కు సరిపోయే విషయాన్ని అందించింది**

భారతదేశాన్ని మతం పేరుతో చీల్చి ఏర్పడ్డ పాకిస్తాన్ 78 సంవత్సరాలుగా భారతదేశంతో మతోన్మాద పోరాటం చేస్తున్నది.పాకిస్తాన్ పచ్చి మతోన్మాదంతో భారతదేశంపై జరుపుతున్న దాడి లాంటిదేనా ఈ మావోయిస్టు నక్సలైట్ల ఉద్యమం? సుమ వేసిన ప్రశ్నకు ఇదే నా అర్థం?
పరాయి దేశమైన పాకిస్తాన్ తీవ్రవాదులతో శాంతి చర్చలకు ప్రభుత్వం ఒప్పుకున్నదని, ఈ దేశ బిడ్డలైన మావోయిస్టులతో ప్రభుత్వం శాంతి చర్చలు ఎందుకు జరపదని సుమ ప్రశ్నించింది.

**- ఈ ప్రశ్న దగ్గరే అసలు సిసలు జవాబు దాగి ఉన్నది**

ఈ దేశాన్ని ఇస్లామీకరించాలని గజ్వా ఏ హింద్ లక్ష్యంతో పనిచేస్తున్న జిహాదీ టెర్రరిస్టుల లాంటి వారేనా ఈ మావోయిస్టు నక్సలైట్లు ? భారత కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్ తో ఎలాంటి చర్చలు ఉండవని ప్రకటించి సంవత్సరాలు అయింది. దేశం బయట నుండి భారతదేశంపై ప్రచ్ఛన్న యుద్ధం నడుపుతున్న ఇస్లామిక్ జిహాదీలు దేశంలోపల ఉన్న తమ స్లీపర్ సెల్స్ తో దశాబ్దాలుగా ఎన్నో ఘోరాలు హత్యలు చేస్తున్నారు. నిన్నటి పెహల్గామ్ ఉదంతంతో భారతదేశం పాకిస్తాన్లోని టెర్రరిస్టు క్యాంపు లపై దాడి చేసింది.
ఒక టెర్రరిజం గా రూపుదిద్దుకున్న మావోయిస్టులపై కూడా భారత దేశ రక్షణ బలగాలు దాడి చేస్తున్నాయి.

తిప్పిరి తిరుపతి తమ్ముడి కూతురు సుమ వేసిన ప్రశ్న మళ్ళీ ఒకసారి అందరూ వేసుకోవాలి?

దేశం బయట శత్రువులు జిహాదీలు ఈ దేశాన్ని ఆక్రమించాలని యుద్ధం చేస్తున్నారు. హత్యలు చేస్తున్నారు మమరిదేశంలోపల ఈ మావోయిస్టు నక్సలైట్లు ఏ లక్ష్యం కొరకు పేలుళ్ల హత్యలు చేస్తున్నారు? తిరుపతి తమ్ముడి కూతురు సుమ తన ప్రేమ ను వ్యక్తపరుస్తూ తన పెదనాన్న తిరుపతిని రమ్మని కోరడము ఆహ్వానించదగ్గది. కానీ ఈ బాలిక సుమ తన పెదనాన్న పై ఉన్న ప్రేమను దేశ పరిణామాలకు ఆపాదించడం ఆలోచించదగ్గ విషయం.జీహాది కుట్రలు, మావోయిస్టు కుట్రలు సమానమేనా? ఈ అమ్మాయి సుమ భావన ఇదేనా?

**- విదేశీ మతోన్మాద టెర్రరిస్టులతో, ఈ దేశ బిడ్డలు మావోయిస్టులు పోటీ పడుతున్నారా? ౨**

సుమ రాసిన ఈ ఉత్తరంలోని అమాయకత్వం వెనక ఉన్న లోతైన భావన సొంత భావన నా?
బాహ్య ప్రేరణ నా? ఒకపక్క జిహాదీలు ఈ దేశాన్ని ఇస్లాం మయం చేయాలని సాయుధ పోరు చేస్తున్నారు.ఈ మావోయిస్టులు చేస్తున్న సాయుధ పోరు ఎవరిపైన?దొరలకు వ్యతిరేకంగా, అణచివేతకు వ్యతిరేకంగా ఎత్తిన తుపాకీని ప్రభుత్వంపై పోరాటానికి ఎక్కుపెడితే ఈ దేశ రాజ్యాంగం, పాలన ఎందుకు కొరకు?దాదాపు 100 సంవత్సరాల క్రితం భారతదేశంలోకి ప్రవేశించిన కమ్యూనిజం శాంతి మార్గం నుంచి, నిరసన నుంచి, తిరుగుబాటు నుంచి, సాయుధ పోరుగా మారి మావోయిజం గా పిలువబడుతున్నది.

**- ఈ మావో ఎవరు? మావో విదేశీయుడు**

చైనా దేశ నాయకుడైన "మావో జెడుంగ్" పేరుతో మావోయిస్టులుగా పిలవబడుతున్న ఈ నక్సలైట్లు ఈ దేశం పై సాయుధ పోరు ఎందుకు చేస్తున్నారు?
ఈ మావోయిస్టులకు ప్రైవేటు గెరిల్లా ఆర్మీ దేనికొరకు?
భూస్వాములు పెట్టుబడిదారులు పెత్తందారులను వదిలిపెట్టి దండకారణ్యంలో దండు కట్టి సాయుధ పోరు పేరుతో ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని చేస్తున్న పోరు ఎవరి మీద?
ఈ దేశ బిడ్డలైన మావోయిస్టులు ఈ దేశ రాజ్యాంగాన్ని పాలనను నమ్మడం లేదు.
ఈ దేశంలోని బిడ్డలు ప్రజాస్వామ్య పద్ధతిలో రాజ్యాంగం వెలుగులో అంబేద్కర్ చూపించిన బాటలో పౌర ప్రభుత్వాలను ఎన్నుకొని పాలన సాగిస్తుంటే, మావోయిస్టుల సాయుధ పోరు ఎవరిమీద?

**- అంబేద్కర్ రాసిన రాజ్యాంగం విలువ లేనిదా?**

జిహాదీ టెర్రరిస్టులు ఈ దేశ రాజ్యాంగానికి విలువనివ్వరు.మావోయిస్టు నక్సలైట్లు ఈ దేశ రాజ్యాంగానికి విలువనివ్వరు.టెర్రరిస్టులతో మావోయిస్టులను పోల్చుతూ సుమ మాత్రమే కాదు చాలామంది కూడా ఇదే ప్రశ్న వేస్తున్నారు.పౌర సంఘాల పేరుతో మేధావుల పేరుతో శాంతి చర్చలను జరపమంటూ ప్రభుత్వాన్ని కోరుతున్న వారు కూడా ఇదే ప్రశ్న వేస్తున్నారు.

**- సుమ ప్రశ్నకి, పౌర సంఘాల ప్రశ్నకి తేడా లేదు. రెండు ఒకటే**

సుమ తన పెద్ద నాన్న తిరుపతికి రాసిన బహిరంగ లేఖ లోని రక్త బంధం అందరినీ కలచి వేస్తుంది.
ఈ బంధంలోని తీపి ప్రభుత్వ కార్యాచరణను ప్రశ్నించడం ఒక అనుమానాన్ని రేపుతున్నది.

**- మావోయిస్టులు ఈ దేశ బిడ్డలు అయినట్లయితే విదేశీ నేత మావో పేరుతో ఎందుకు పోరాడుతున్నారు? సుమ తన పెదనాన్న తిరుపతిని ఈ విషయం కూడా ప్రశ్నించాలి**

తిరుపతి తమ్ముడి కూతురు సుమ ఈ విషయాన్ని స్పృశించి ఉంటే బాగుండేది.

**- ఈ ప్రశ్న సుమ వేసిందా? లేదా ఎవరన్నా వేయించారా?**

మావోయిస్టుల మరణాలు ఎంతటి బాధాకరమైనవో, మావోయిస్టుల చేతుల్లో చనిపోయిన వారి మరణాలు కూడా అంతే బాధాకరమైనవి.మావోయిస్టులు ఎవరిని అడిగి ఈ సాయుధ పోరు చేస్తున్నారు? మావోయిస్టులు అకస్మాత్తుగా ఎందుకు శాంతి చర్చలు అని అంటున్నారు? ఎవరిని అడిగి మావోయిస్టులు సాయిధ పోరు ప్రారంభించారు? తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధిస్తామని నినాదాలు ఇచ్చిన మావోయిస్టులు ఇప్పుడు శాంతి చర్చలు ఎందుకు కోరుకుంటున్నారు? తుపాకీ గొట్టం తో రాజ్యాధికారం రాదు అని మావోయిస్టు నక్సలైట్లు భావిస్తే, తమ ఈ తుపాకీ గొట్టాన్ని వదిలిపడుతున్నామని, శాంతి మార్గంలో తమ కార్య ఆచరణను కొనసాగిస్తామని ప్రకటిస్తే అందరూ స్వాగతిస్తారు. విదేశీ టెర్రరిస్టులతో జరిపే ప్రభుత్వ పోరులో ఎన్నో అంశాలు దాగి ఉంటాయి. దేశ సరిహద్దులు, ఒక దేశ సార్వభౌమత్వము, దౌత్య నీతి ఉంటాయి. ఏదేమైనా.. ఈ దేశంలో విదేశీ మానస పుత్రుల, బానిస పుత్రుల సంఖ్య బయటపడుతున్నది.ఈ రహస్య కుట్రలు సామాన్యులకు కూడా అర్థమవుతున్నది.ఈ మానస పుత్రులను, బానిస పుత్రులుగా మార్చిన విదేశీ సిద్ధాంతాలు హింసను రేపుతున్నాయి. విదేశీ మతాల ఉన్మాదాలు ఈ దేశంలో హింసను రేపుతున్నాయి. ఒక మార్క్స్, ఒక లెనిన్, ఒక మావో.. వీళ్ళందరూ విదేశీ సిద్ధాంతకారులు. విదేశీ నాయకులు.మన భారత జాతి సహజంగా సహనశీలమైనది. సహనశీలమైన భారతీయతను హింసతో రూపుమాపాలని ప్రయత్నిస్తున్న ఇస్లామిక్ జిహాద్ శక్తులు, మావోయిస్టు శక్తులు ఒక్కటి కావని నిరూపించుకునే బాధ్యత ఇప్పుడు నక్సలైట్లదే.వేయి సంవత్సరాల పరాయి పాలనతో ఆత్మ విస్మృతిలోకి జారుకున్న వ్యక్తుల్లో ఈ కమ్యూనిస్టు శక్తులు కూడా ప్రముఖంగా ఉన్నాయి. ఈ కమ్యూనిజం భావజాలం మాయాజాలంగా మారిపోయింది. పాపం మావోయిస్టులు తామేం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. స్వయంగా మావో దిగివచ్చి చెబితే తప్ప ఈ మావోయిస్టులకు తమ పోరాటం లోని అసహజ కార్యరూపం అర్థం కాదు. మహాత్మా మావో.. భువి నుంచి దివికి దిగిరా..
నీ పేరు పెట్టుకుని భరతజాతి బిడ్డలు జరుగుతున్న మరణ హోమాన్ని ఆపు తండ్రి.నీ దేశం చైనాలో ఏ పాలన రీతి ఉన్నదో ప్రపంచానికి ఇప్పటికీ అర్థం కాలేదు.నీవైనా మా భారత దేశంలోని మావోయిస్టు బిడ్డలకు అంటే నీ పేరు పెట్టుకున్న మా బిడ్డలకు సత్యం బోధించు తండ్రి. లాంగ్ మార్చ్ పేరుతో చైనాలో నీవు కమ్యూనిజాన్ని స్థాపించి పొంగిపోయావు. కానీ నీ కమ్యూనిజం చైనాలో దుర్భిని పెట్టి వెతికినా కనిపించడం లేదు.నీవు కనిపెట్టిన లాంగ్ మార్చ్ నీ దేశంలో పాలన బాగుపడ్డదని భావించి నీ తనువు చాలించి పై లోకాలకు వెళ్లావు.నీ చైనాలో కమ్యూనిజం ఎప్పుడో మాయమైంది. పెట్టుబడిదారీ వ్యవస్థ రాజ్యమేలుతున్నది.అయ్యా మావో.. నీ దేశం చైనా ఒక సామ్రాజ్యవాద దేశంగా మారిపోయింది.పక్క దేశాలను కబలించుకుంటూ పోవడమే ఒక కార్యక్రమంగా నీ దేశం చైనా పెట్టుకున్నది.అయ్యా మావో.. నీవు చెప్పే వరకు భారతదేశంలోని నీ అనుచరులైన మా బిడ్డలు మారేటట్టు లేరు.వందేళ్ల కమ్యూనిజం భారతదేశంలో ఒక నాయకున్ని కూడా సృష్టించుకోలేకపోయింది.భారత కమ్యూనిజం లో ఏదో లోపం ఉన్నదని నీవైనా చెప్పు తండ్రి. అతి చిన్న దేశం క్యూబా ఒక ఫిడెల్ కాస్ట్రోను సృష్టించుకున్నది.ప్రపంచంలోనే అతిపెద్ద దేశాల్లో ఒకటైన భారతదేశం మాత్రము ఈ వందేళ్లల ఒక్కరంటే ఒక్క కమ్యూనిస్టు నాయకున్ని రూపొందించలేకపోయింది.మీ చైనా లాగా భారతదేశం కూడా ఒక సొంత కమ్యూనిస్టు నాయకుల్ని సృష్టించుకుని, ఒక దేశవాళీ కార్యక్రమాన్ని రూపొందించుకుంటే తప్ప భారత దేశంలో కమ్యూనిజం మనుగడ సాగించదని నీవైనా చెప్పు తండ్రి.దివంగత అంబేద్కర్ మహాశయుడు రూపొందించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైనదని నీవైనా నీ పేరు పెట్టుకున్న మావోయిస్టులకు చెప్పు తండ్రి.కాలం చెల్లిన కమ్యూనిజం ను పట్టుకొని వేలాడడం మానేయమని నీవు చెబితే తప్ప మా భారత మావోయిస్టులకు అర్థము అయ్యేట్టు లేదు తండ్రి.భారత రాజ్యాంగం వర్ధిల్లాలని, భారత ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని నీవైనా భారత మావోయిస్టులకు చెప్పు తండ్రి.నీ పేరు చెప్పుకొని సాయుధ పోరు చేస్తున్న మా దేశ బిడ్డలు మావోయిస్టులు నీవు చెబితే తప్ప మారేటట్టు లేరు.

**-"భారత రాజ్యాంగం వర్ధిల్లాలి" అని ఒకసారి గట్టిగా నినదించి పో తండ్రి**

**"జై భీమ్ .. జై సంవిధాన్"**

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయకులు

**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ మే 30**

దేశంలో రైతాంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచడంతో రైతుల కుటుంబాలలో ఆనందంవెల్లి విరుస్తుందని కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర పెంచి క్యాబినెట్ ఆమోదం పొందినందుకు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి భాజపా నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులను అభివృద్ధిపరిచేందుకు పండించిన పంటలకు కనీస మద్దతు ధర పెంచడం వల్ల వ్యవసాయం పట్ల రైతులకు ఆసక్తి కనబరిచినట్లు అవుతుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి బాన్సువాడ నియోజకవర్గం రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిదుర సాయిలు, బిజెపి పట్టణ అధ్యక్షులు కోనాల గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు తృప్తి ప్రసాద్ , చీకట్ల రాజు, కొండని గంగారం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఫక్ఫ్ బోర్డు చట్టాన్ని నిరసిస్తూ మానవహారం చేపట్టిన ముస్లింలు

**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ మే 30..**



బాన్సువాడ పట్టణంలోని తాడ్కోల్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఫక్ఫ్ బోర్డ్ చట్టానికి వ్యతిరేకంగా బాన్సువాడ తంజిముల్ మజీద్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు మానవహారం చేపట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఫక్ఫ్ బోర్డ్ చట్టం వల్ల ముస్లింలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, వెంటనే ఫక్ఫ్ బోర్డ్ చట్టాన్ని రద్దు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మసీదుల ప్రతినిధులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక

శనివారం మే 31 2025

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అన్ని విధాలుగా తోడ్పాటు

- ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి...
- కలెక్టర్ తో కలిసి సామూహిక ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ...











**కబురు న్యూస్,నిజామాబాద్,మే 30 :** నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయాలనే బృహత్తర సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తోందని ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి ముందుకు వచ్చే లబ్ధిదారులకు ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని భరోసా కల్పించారు. నిజామాబాద్ జిల్లా బాన్సువాడ శాసన సభ నియోజకవర్గంలోని పోతంగల్ మండలం హంగర్గఫారంలో 40 మంది లబ్దిదారులకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శుక్రవారం ఆయన సామూహిక భూమి పూజ చేశారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తదితరులతో కలిసి పోచారం ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

కోటగిరి, పోతంగల్ మండలాలకు చెందిన 510 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పత్రాలు (ప్రొసీడింగ్స్) అందజేశారు. అంతకుముందు కోటగిరి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిర్మించిన మోడల్ ఇంటిని సందర్శించి లాంఛనంగా ప్రారంభించారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ. 5 లక్షల లోపు వ్యయంతో ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసిన ఇంటి నిర్మాణ ఖర్చు, పనుల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మోడల్ ఇంటిని సందర్శింపజేసి, నిర్ణీత వ్యయంతో ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.

హంగర్గఫారంలో ఏర్పాటు చేసిన సభలో ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో ధనికులు, పేదలు ఎవరైనా సరే సుఖంగా జీవించాలంటే ఇల్లు, ఇల్లాలు ఎంతో అవసరం అవుతాయని అన్నారు. దీనిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పథకం కింద పేదలకు ఇళ్ల నిర్మాణాలకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తోందని అన్నారు. ఈ నిధులను లబ్ధిదారులు ఒక్క నయాపైసా కూడా తిరిగి కట్టాల్సిన అవసరం లేదని సూచించారు. ఇళ్ల మంజూరీ కోసం ఎవరికీ ముడుపులు ఇవ్వకూడదని, అధికారుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా అర్హులైన పేదలను గుర్తించి దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని పోచారం తెలిపారు. కుల మతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హత ప్రాతిపదికన లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని స్పష్టం చేశారు. పొరుగున ఉన్న మహారాష్ట్ర లో అక్కడి ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి కేవలం లక్షా 25.వేల రూపాయలను మాత్రమే ఇస్తోందని, భారత దేశంలోనే మరెక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని అన్నారు. లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా అందించేలా, తక్కువ ధరకు ముడి సరుకులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇళ్ల నిర్మాణాల ప్రగతిని నిశితంగా పర్యవేక్షిస్తూ, లబ్దిదారులకు సహకారం అందించాలని సూచించారు. ఇదివరకు రాష్ట్రంలోనే అత్యధికంగా బాన్సువాడ నియోజకవర్గంలో 11 వేల రెండు పడక గదుల ఇళ్లను నిర్మించి, పేదలకు అందించామని గుర్తు చేశారు. అదే తరహాలో ప్రస్తుతం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి వాటి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా కృషి చేస్తున్నామని అన్నారు.కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ,తొలి విడతలో ప్రభుత్వం నివేశన స్థలాలు కలిగి ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తోందని తెలిపారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటి విడతగా 3500 చొప్పున మంజూరు చేయడం జరిగిందని అన్నారు. లబ్ధిదారులు చేపట్టే ఇంటి నిర్మాణ దశలను అనుసరిస్తూ నాలుగు విడతలలో రూ. ఐదు లక్షలను వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందని సూచించారు. బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణం పూర్తి అయిన వెంటనే ఒక లక్ష రూపాయలు,రూఫ్ లెవెల్ కు మరో లక్ష రూపాయలు ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. రూఫ్ వేశాక రెండు లక్షల రూపాయలను, నిర్మాణం పూర్తయ్యాక మిగతా లక్ష రూపాయలు ఖాతాలో జమ చేస్తుందని సూచించారు.మంజూరీలు అందుకున్న లబ్ధిదారులు ఎలాంటి అపోహలకు లోను కాకుండా తక్షణమే నిర్మాణ పనులు ప్రారంభించాలని హితవు పలికారు.ఈ పథకానికి నిధుల కొరత లేదని, పైలెట్ గ్రామాలలో రూఫ్ లెవెల్, లెంటల్ లెవెల్ వరకు నిర్మాణాలు పూర్తి చేసుకున్న 355 మందికి ఇప్పటికే వారి ఖాతాలలో డబ్బులు జమ చేశామని కలెక్టర్ తెలిపారు.అధికారులు ఇళ్ల నిర్మాణాలు నిరంతరం పర్యవేక్షిస్తూ,ప్రతీ సోమవారం నిర్మాణ దశలను బట్టి లబ్దిదారుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమాలలో అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు,లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులు మరణిస్తే సంతాపమా?

- కొలంబియా తీరుపై శశిథరూర్ అసహనం
- పాక్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎండగట్టిన థరూర్ బృందం

**కరపత్రం ప్రతినిధి న్యూఢిల్లీ,మే 30:** ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరుల పట్ల కనీస సానుభూతి వ్యక్తం చేయకపోగా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో చనిపోయినవారికి మాత్రమే సంతాపం తెలిపిన కొలంబియా ప్రభుత్వ వైఖరి తీవ్రంగా నిరాశపరిచిందని భారత ప్రతినిధి శశిథరూర్ వ్యాఖ్యానించారు.

ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులు, భారత్ తీసుకున్న చర్యలను కొలంబియా అధికారులకు వివరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు శశిథరూర్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడంపై కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ అసహనం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పాకిస్థాన్ అనుసరిస్తున్న విధానాన్ని ఎండగట్టేందుకు భారత పార్లమెంటరీ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు పలు దేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అందులో శశిథరూర్ నాయకత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాకు వెళ్లింది. ఈక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద దాడుల బాధితులపై సానుభూతి వ్యక్తపరచకుండా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడం మమ్మల్ని నిరాశ పరిచింది. మా ఆత్మరక్షణ హక్కును మాత్రమే మేము వినియోగించుకున్నాం. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులను గురించి కొలంబియా అధికారులతో వివరంగా మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ దేశం కూడా అనేక ఉగ్రదాడులను చూసింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా భారత్ అనేక దాడులను భరించింది. పాకిస్థాన్ తన సైనిక పరికరాలను వారి రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి కోసం వినియోగిస్తోంది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే మా విధానాలు ఉంటాయఅని థరూర్ పేర్కొన్నారు. పహల్గాం దాడి వెనక పాక్ ప్రాయోజిత ఉగ్రవాదం ఉందనడానికి భారత్ వద్ద కచ్చితమైన ఆధారాలున్నాయని థరూర్ వెల్లడించారు. ఈసందర్భంగా పాక్‌లోని మొత్తం రక్షణ పరికరాల్లో 81శాతం చైనా నుంచి అందుతున్నవేనని తెలిపారు. పాక్ తన సైనిక పరికరాలను రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి చేసేందుకు వినియోగిస్తోందని మండిపడ్డారు. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే భారత్ విధానాలు ఉంటాయని ఈ సందర్భంగా శశిథరూర్ స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాము అంతర్జాతీయ వేదికలపై కూడా ప్రస్తావించనున్నట్లు- థరూర్ వెల్లడించారు. పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదంపై తాము జరుపుతున్న పోరు గురించి ప్రపంచ దేశాలకు వివరించేందుకు భారత్ మొత్తం ఏడు అఖిలపక్ష దౌత్య బృందాలను ఏర్పాటు చేసిన విషయం విదితమే. భారత పార్లమెంట్ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తున్నాయి. ఇందులో భాగంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాలో పర్యటిస్తోంది. ఈ సందర్భంగా థరూర్ అక్కడ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కొలంబియా ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

# కడప మహానాడు అద్భుత విజయం

- జిల్లా నాయకత్వమంతా శ్రమించి పనిచేశారు
- కార్యకర్తల సమిష్టికృషి అభినందనీయం
- టెలి కాన్ఫరెన్స్‌లో నేతలను ప్రశంసించిన చంద్రబాబు

**కరపత్రం ప్రతినిధి అమరావతి,మే 30:** కడప మహానాడు అద్భుతంగా జరిగిందని.. జిల్లా నాయకత్వమంతా కలిసి పనిచేసి విజయవంతం చేశారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సక్సెస్ చేసిన నేతలకు అభినందనలు... కార్యకర్తలకు హ్యాట్సాఫ్ అని అభినందించారు. నాయకత్వం సమిష్టిగా పనిచేస్తే ఏ కార్యక్రమమైనా సజావుగా జరుగుతుందని కడప మహానాడుతో నిరూపితమైందన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు, గ్రామస్థాయి నాయకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మంత్రులంతా కార్యకర్తల్లా పనిచేసి స్ఫూర్తినిచ్చారని కొనియాడారు. మహానాడుకు ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రావడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. మహానాడులో ప్రవేశపెట్టిన 'నా తెలుగు కుంటుంబం'లోని ఆరు శాసనాల కాన్సెప్ట్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తున్నామన్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా నిర్ణయాలపై ప్రజల్లో సానుకూలత ఉందని తెలిపారు. ప్రజలకు ఏడాది పాలనలో ఏం చేశామో... రాబోయే రోజుల్లో ఏం చేస్తామో మహానాడు ద్వారా వివరించామన్నారు. ప్రజలతో నాయకులు మరింత మమేక మవ్వడం ద్వారా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలపై నిరంతరం చర్చించేలా చూడాలని సూచనలు చేశారు.

తాను ప్రతి నెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి కారణం కూడా అదే అని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యేలు కూడా విధిగా పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు ప్రారంభిస్తామని... ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా సంక్షేమ కేలండర్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయకులు



**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ మే 30**

దేశంలో రైతాంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచడంతో రైతుల కుటుంబాలలో ఆనందంవెల్లి విరుస్తుందని కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర పెంచి క్యాబినెట్ ఆమోదం పొందినందుకు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి భాజపా నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులను అభివృద్ధిపరిచేందుకు పండించిన పంటలకు కనీస మద్దతు ధర పెంచడం వల్ల వ్యవసాయం పట్ల రైతులకు ఆసక్తి కనబరిచినట్లు అవుతుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి బాన్సువాడ నియోజకవర్గం రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిదుర సాయిలు, బిజెపి పట్టణ అధ్యక్షులు కోనాల గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు తృప్తి ప్రసాద్ , చీకట్ల రాజు, కొండని గంగారం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఫక్ఫ్ బోర్డు చట్టాన్ని నిరసిస్తూ మానవహారం చేపట్టిన ముస్లింలు






**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ మే 30**

బాన్సువాడ పట్టణంలోని తాడ్కోల్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఫక్ఫ్ బోర్డ్ చట్టానికి వ్యతిరేకంగా బాన్సువాడ తంజీముల్ మజీద్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు మానవహారం చేపట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఫక్ఫ్ బోర్డ్ చట్టం వల్ల ముస్లింలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, వెంటనే ఫక్ఫ్ బోర్డ్ చట్టాన్ని రద్దు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మసీదుల ప్రతినిధులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు

**కరపత్రం ప్రతినిధి బాన్సువాడ మే 30**



బీర్కూర్ మండలంలోని దామరంచ గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణానికి శుక్రవారం కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు బోయిని శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుజాత,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయిని శంకర్, సొసైటీ వైస్ చైర్మన్ దొంతురం గంగారం, నాయకులు కొత్త కాపుకాంత్ రెడ్డి, కాశిరాం, దొంతురం కాశీరాం, మేదరి లక్ష్మీనారాయణ, తోట ప్రభాకర్,నారాయణ, సాయిలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# త్రిశక్తి పీఠం విగ్రహ పున ప్రతిష్టాపనలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా

**కరపత్రం ప్రతినిధి వర్ని మే 30**



వర్ని మండలంలోని పాత వర్ని గ్రామంలో త్రి శక్తి పీఠం మహాకాళి మహాలక్ష్మి మహా సరస్వతి విగ్రహ పున ప్రతిష్టాపన కార్యక్రమం వేద పండితులు గోవింద శర్మ అర్చకత్వంలో వేద మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా జరుగుతుంది. శుక్రవారం యాగశాల ప్రవేశ కార్యక్రమం తో పాటు పుణ్యవచనం, హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. హోమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు గోవింద శర్మ, శ్రీకాంత్ శర్మ, ప్రశాంత్ శర్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.